# వానాకాలం ఏడు కోట్ల బోనస్ వెంటనే విడుదల చేయాలి

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత లేకుండ చూడాలి**

**దళారులను ఆశ్రయించి మోసపోవద్దు**

**రైతులకు అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానివి అధికారులదే**

**కౌడిపల్లి ఏప్రిల్ 16 సిరి న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా వానకాలం సన్న రకం ధాన్యానికి బోనస్ రూపాయలు మెదక్ జిల్లా వ్యాప్తంగా బకాయి ఏడు కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని, కేంద్రాల వద్ద రైతులకు అసౌకర్యం కలిగించవద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిది లోని వెంకట్రావుపేట్, రాజీపేట్, రాయిలాపూర్ ,నాగసాన్పల్లి,తిమ్మాపూర్, దేవులపల్లి, మహమ్మద్ నగర్, కౌడిపల్లి, వెల్మకన్నా, తదితర గ్రామాలలో మంగళవారం ఐకెపి, మహమ్మద్ నగర్, సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికినర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాలను గ్రామాలవారిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రైతులను ఉద్దేశించి సునీత రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టొద్దని రైతులకు సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సన్న రకానికి 500 బోనస్ ప్రకటించిన విదంగా వానాకాలం పంట కొనుగోలులో మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏడు కోట్ల బకాయి పెట్టిందని వెంటనే బకాయి బిల్లు విడుదల చేసి రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. అలాగే ఈ పంట కొనుగోలు వెంటనే రైతు ఖాతాలో రూపాయలు జమ అయ్యే విధంగా ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద గన్ని బస్తాల కొరత నెలకొందని అధికారులు వెంటనే కొడత లేకుండా చూడాలన్నారు. రైతు నుండి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి తరలించి రైతులపై తూకం తగ్గకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, ఏవో స్వప్న జాదవ్, ఐకెపి కెటిఎమ్ సంగమేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా ,మాజీ ఎంపీటీసీలు ప్రవీణ్ కుమార్, సయ్యద్ పాషా, పిఎసిఎస్ సొసైటీ సీఈవో దుర్గా గౌడ్, ఆర్ ఐ శ్రీహరి, మాజీ సర్పంచులు ఎల్లం, సంజీవ్, చంద్రశేఖర్ గుప్తా ,మహిపాల్ రెడ్డి, లింగం గౌడ్ ,కాంతారావు, నాయకులు అమర్ సింగ్ రాథోడ్ ,నాయికోటి రాజు,సంజీవ్, ఉరట్ల శివ, కుత్బుద్దీన్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సార ప్రతాప్ గౌడ్ ,సొసైటీ డైరెక్టర్లు మల్లేశం, రమేష్ గుప్తా, నరసింహులు, సీసీలు నాగరాజు, రమేష్,ఐకెపి సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని లబ్ధిదారుల ఆందోళన

**తహసిల్దార్ కార్యాలయంను ముట్టడించిన లబ్ధిదారులు**

**చేగుంట ఏప్రిల్ 15 సిరి న్యూస్**





చేగుంట మండలం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు సిపిఎం జిల్లా కార్యదర్శి బాలమణి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంఎదుట ఆందోళన చేపట్టారు. గతప్రభుత్వం 108 ఇండ్లు నిర్మించినది అని, అప్పుడు మాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో పేర్లు వచ్చినప్పటికి మాకు ఇంకా అధికారికంగా ఇండ్లు ఇవ్వడం లేదు అని, మాకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో అనర్హులు ఉన్నారని, వారు అనధికారికంగా గృహప్రవేశం చేశారన్నారు. దీనితో చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ లబ్ధిదారులకు బుధవారం వారం వరకు ఖాళీ చేయాలని ఆదేశించారు. బాధితులు మాట్లాడుతూ మాకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే మాకు ఇవ్వాలని లేని యెడల మాకు చావే శరణ్యమని, మాకు ఎలాంటి స్వంత ఇండ్లు లేవు అని, మాకు జాబితాలో వచ్చిన పేర్ల ప్రకారం తక్షణమే మాకు ఇండ్లు ఇవ్వాలి అని అన్నారు . ఈ విషయం లో తహసిల్దార్ శ్రీకాంత్ ని వివరణ కోరగా లబ్ధిదారుల గురించి గతంలో లిస్టు ఫైనల్ చేసినాకానీ దానిలో కొన్ని సమస్య లు ఉన్నాయని, దానిని ఇప్పటివరకు కాంట్రాక్టర్ ప్రభుత్వానికి కి అప్పచెప్పలేదుఅని. ఆయన ప్రభుత్వనికి కి అప్పజెప్పిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం లబ్ధిదారులను మళ్ళీ ఎంపిక చేసి దాని ప్రకారం లబ్ధిదారులు అందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పటివరకు ఎవరు కూడా అక్రమంగా అక్కడికి పోయి ఉండరాదు, అందరు అక్కడ నుండి ఇల్లు ఖాళీ చేసి వెళ్లాలని అన్నారు. లేని ఎడల చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడొద్దు

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.**

**సన్న బియ్యం కేంద్రానిది , సోకు కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**

**కౌడిపల్లి ఏప్రిల్ 16 సిరి న్యూస్**




విద్యార్థినిల జీవితాలతో చెలగాటం ఆడద్దని ,హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హాస్టల్ సిబ్బందివిధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని సమీకృత బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు .ఆదివారం హాస్టల్ విద్యార్థులు అల్పాహారం తిని అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకొని వసతి గృహన్నీ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ నర్సమ్మతో మాట్లాడి పరిస్థితులపై ఆరా తీశారు . హాస్టల్లోని అన్ని రూములు తిరిగి పరిస్థితిని ఆరా తీశారు. హాస్టల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సిబ్బందిపై మండిపడ్డారు . వంటశాల బాత్రూంలో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంతో తాండవిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేస్ చార్జీలు పెంచి ఇస్తున్నామని ప్రగల్బాలు పలికిన ప్పటికీ క్షేత్రస్థాయిలో అదిఎక్కడ అమలుకావట్లేదని ఆరోపించారు, రాష్ట్రంలో వసతి గృహాలను పట్టించుకున్న పాపాన ఏ ప్రభుత్వం పోతలేదని అన్నారు. హాస్టల్లో ఏ ఒక్క వస్తువు లేకపోవడం విడ్డూరమన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారంచేసేవిధంగా చూడాలన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠినమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కలెక్టర్ కోరారు . కేంద్ర ప్రభుత్వం నిధులతో సన్నబియ్యం పంపిణీ చేసే కాంగ్రెస్ ప్రభుత్వం సొమ్మొకడిది సోకొక్కడిది అన్న చందంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్మ కన్నా మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ మండల అధ్యక్షుడు రాకేష్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ మహిపాల్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్, మండలం కార్యదర్శి కృష్ణ, నాయకులు అశోక్ గౌడ్, నాగేష్ గౌడ్, పాల్గొన్నారు